క్లుప్తంగా

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆర్డీఓ అమరేందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ ఆడెపు అందాలు, డిప్యూటీ తహసీల్దార్ షఫీఓద్దీన్, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ పాండు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

మోత్కూరు : మండలంలోని రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం 50 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్, చరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

తుర్కపల్లి : మండలంలోని మాధాపూర్ గ్రామానికి చెందిన విజయకు మంజూరై రూ. లక్షా 25 వేల ఎల్ఓసీని బుధవారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అన్నం రాజు అందజేశారు. కార్యక్రమంలో మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

చౌటుప్పల్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభలను గురువారం నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సందీప్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభలు ఈనెల 22వరకు కొనసాగుతాయన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు సకాలంలో గ్రామసభలు నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు.

అందుబాటులో ఎరువులు

చౌటుప్పల్ : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆ సంఘం చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా, డీఏపీ, పోటాష్ ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

మోత్కూరు : ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. బుధవారం మండలంలోని పాలడుగులో సీపీఎం గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ పాలనపై విశ్వాసం కోల్పోయిన ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకుని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారన్నారు. సమావేశంలో పిట్టల చంద్రయ్య, దడిపల్లి ప్రభాకర్, చింతకింది సోమరాజ్, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపెల్లి గంగయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది

తుర్కపల్లి: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస నెరవేరుస్తుందని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బీసీ వర్గానికి చెందిన బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాంనాయక్, ఆంజనేయులు, నిఖిల్‌గౌడ్, పూలపల్లి వెంకటేశ్, పనగట్ల సుదర్శన్, సోమోల్ల వెంకటేశం, బాలక్రిష్ణ, సుదర్శన్, శేఖర్, బొత్త రాములు, సత్యనారాయణయాదవ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలి

మోత్కూరు : అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్య తీసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో ఉన్న రెండు డిగ్రీ కళాశాలలు సిండికేట్‌గా మారి పరీక్ష ఫీజుల పేరిట విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

రమణేశ్వరంలో కొనసాగుతున్న పూజలు


పూజలు చేస్తున్న రమణానంద మహర్షి

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి లోని రమణేశ్వరం లో శివలింగాల ప్రతిష్ఠాపనలో భాగంగా చేస్తున్న పూజలు కొనసాగుతున్నాయి. బుధవారం సిద్ధగురు రామనానంద మహర్షి ఆధ్వర్యంలో దశ భైరవుల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

జిల్లావ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం వివిధ రాజకీయ పార్టీలు, కులసంఘాలు, ప్రజాసంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరిటౌన్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


భువనగిరి : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మోత్కూరు : అంబేద్కర్ విగ్రహానికినివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు


రాజాపేట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


భువనగిరి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


తుర్కపల్లిలో..


ఆలేరురూరల్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


వలిగొండలో..


మోత్కూరు : అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


గుండాల : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


యాదగిరిగుట్ట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏసీపీ, సీఐ, నాయకులు


మోటకొండూర్: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


రామన్నపేట : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


భూదాన్‌పోచంపల్లి : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


చౌటుప్పల్ : నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు


బొమ్మలరామారంలో..

ఎమ్మెల్యేలను కలిసిన నాయకులు

యాదగిరిగుట్ట: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన పలువురు ఎమ్మెల్యేలను బుధవారం మండలానికి చెందని పలువురు నాయకులు కలిసి సన్మానించారు. సూర్యాపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన గుంతకండ్ల జగదీష్‌రెడ్డిని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ కలిసి శాలువాతో సన్మానించారు. కొత్తగూడెం నుంచి విజయం సాధించిన కూనంనేని సాంబశివరావును యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీపీఐ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నల్లగొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాలు కలిసి సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో బబ్బూరి శ్రీధర్, పేరబోయిన మహేందర్, ఇండ్ల వెంకటేష్, ఎరుకల హేమేందర్, వెంకటేష్, పాకాల రాజు, బాలకిషన్ తదితరులున్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు


పూజలు చేస్తున్న భక్తులు

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరులో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోళ్ల స్వామి, మాజీసర్పంచ్‌లు మంచిరాజు శరత్‌చందర్, జెట్టి బాలమల్లయ్య, పానుగోటి వెంకటేశ్వర్‌రావు, ఎడవల్లి దుర్గాప్రసాద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి


మాట్లాడుతున్న ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్ : ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. స్థానిక రాజీవ్ స్మారక భవనంలో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రభుత్వం మాట నిలుపుకుంటుందన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రావు, నాయకులు ఖయ్యూం, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మొగుదాల రమేష్, అచ్చయ్య, నర్సింహ, రాజయ్య, భీమయ్య, భాస్కర్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

నియంతపాలన నుంచి ప్రజలకు విముక్తి

- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

భూదాన్‌పోచంపల్లి : నియంత పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిందని మాజీ ఎంపీ, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన రాష్ట్ర కన్వీనర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో ఉన్న పట్టుతో అసెంబ్లీ ఎన్నికలలో గెలిచిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపే ఉంటారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2014 నుంచి జరిగిన అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఎంతో ఉందన్నారు. ఉచిత కరెంట్, ఎరువులు, ఉచిత రేషన్ బియ్యం, వైద్యం కోసం లక్షల కోట్లు నిధులు మంజూరీ చేసిందన్నారు. అయితే కేసీఆర్ మోదీ ఫోటో కన్పించకుండా అన్ని తన పథకాలుగా తప్పుడు ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. తాను భువనగిరి ఎంపీగా ఉన్న సమయంలో రూ.9వేల కోట్ల నిధులు తీసుకొచ్చానని తెలిపారు. ప్రస్తుత ఎంపీ ఒక్కనాడు పార్లమెంట్‌లో మాట్లాడలేదని విమర్శించారు. పర్యాటక కేంద్రమైన హెరిటేజ్ విల్లేజ్‌గా పోచంపల్లికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చింది కూడా బీజేపీ ప్రభుత్వమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అమలు చేస్తుందన్నారు. 18 కులవృత్తుల ఆర్థిక స్వాలంభనకు రుణాలు అందిస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, నవీన్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యం, గంజి బస్వలింగం, డబ్బీకార్ సాహేశ్, ఏలే శ్రీనివాస్, రచ్చ సత్యనారాయణ, చెరుకు వెంకటేశం పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

చురుగ్గా మోడ్రన్ ధోబీఘాట్ పనులు

- రూ.2 కోట్లతో నిర్మాణం
- అధునాతన యంత్రాలతో ఏర్పాటు

మోత్కూరు : పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో బిక్కేరు చెంతన రూ.2 కోట్లతో నిర్మిస్తున్న మోడ్రన్ ధోబీ ఘాట్ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రెండు నెలల క్రితం అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో దోబీఘాట్ నిర్మాణం చేపట్టారు. స్లాబ్ దశలో పనులు ఉన్నాయి. వీటిలో రూ.45 లక్షలు యంత్రాలకు వినియోగించనున్నారు. మరో 3 నెలల్లో దోబీఘాట్ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు పేర్కొంటున్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు 100 రజక కుటుంబాలు కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రధాన రోడ్డు వెంటతో పాటు ల్యాండ్రీ దుకాణాలు నిర్వహిస్తుండటంతో పాటు తమ స్వంత నివాస గృహాల్లో కూడా షాపులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అప్పటి ప్రభుత్వం ల్యాండ్రీ దుకాణం వారికి 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందిస్తుంది. మోడ్రన్ ధోబీఘాట్ నిర్మాణం పూర్తి కాగానే పెద్ద షెడ్డు నిర్మిస్తారు. అనంతరం యంత్రాలను అమరుస్తారు. అధునాతన విధానంలో బట్టలు ఉతికే యంత్రాలు, ఉతికిన వాటిని ఆరబెట్టే యంత్రాలు తరువాత ఇస్త్రీ చేసి పెట్టే యంత్రాలను ప్రభుత్వమే సమకూర్చనున్నది. గంటకు 200 దుస్తులు ఉతికి ఇస్త్రీ చేసే యంత్రాలను రూపొందించారు.


నిర్మాణంలో ఉన్న మోడ్రన్ ధోబీఘాట్

మూడు నెలల్లో పూర్తి



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో మోడ్రన్ ధోబీఘాట్‌ను రూ.2 కోట్లతో నిర్మిస్తున్నాం. ఇప్పటికీ 75 శాతం పనులు పూర్తయ్యాయి. మరో 3నెలల్లో దోభీఘాట్ అందుబాటులోకి రానుంది. పూర్తి స్థాయి మిషనరీ వస్తుంది. మున్సిపాలిటీ రజకులకు ధోబీఘాట్ ఎంతో ఉపయోగ పడుతుంది.

– శ్రీకాంత్,
మున్సిపల్ కమిషనర్, మోత్కూరు

సంతోషంగా ఉంది



ప్రభుత్వం ఆధునిక ధోబీఘాట్ నిర్మిస్తున్నది. మా రజక వృత్తిదారులకు చాలా సంతోషంగా ఉంది. మోడరన్ దోబీఘాట్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు. మా వృత్తిలో కూడా ఇబ్బందులు తప్పనున్నాయి.

– కూసంపల్లి సోమనర్సయ్య,
మోత్కూరు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి


మోటకొండూర్ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు


బొమ్మలరామారం : విజేతలకు బహుమతులు అందజేస్తున్న పీఈటీలు

వలిగొండ : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారి శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి చెస్ పోటీలను ఆయన ప్రారంభించారు. కాగా అండర్ – 17 బాలుర విభాగంలో చుక్క అర్జున్ జిల్లా పరిషత్ పాఠశాల టేకులసోమారం, ఎం. భాస్కర్, వెల్వర్తి ప్రభుత్వ పాఠశాల, బాలికల విభాగంలో దివ్య కస్తూర్బా పాఠశాల వలిగొండ, నందిని జిల్లా పరిషత్ పాఠశాల వేములకొండ, అండర్ – 14బాలుర విభాగంలో ఆర్ శివసాయి, జిల్లా పరిషత్ పాఠశాల సంగెం, పి. మనోజ్, జిల్లా పరిషత్‌పాఠశాల, వలిగొండ, బాలికల విభాగంలో ఎస్. చైతన్య జిల్లా పరిషత్ పాఠశాల దుప్పెల్లి, విలిందా, జిల్లా పరిషత్ పాఠశాల, వలిగొండ గెలుపొందారు. వీరికి ఎంఈఓ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకోజు భాస్కర్, గంజి చండీదాస్ ,గంధమల్ల స్వామిరాజ్, మల్లేశం ,సత్యవతి, జయరాణి ,మమత ,మాధవి ,ఐలయ్య ,పోలేపాక సాయి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్–14, అండర్–17 బాలబాలికల చెస్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘురాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గడసంతల మధుసుదన్, కొరటికంటి వినోద్‌గౌడ్, గంజి ప్రసాద్, రాంప్రసాద్, నవనీత, భూమండ్ల రవీందర్ ఉన్నారు.


వలిగొండ : చెస్ ఆడుతున్న విద్యార్థులు

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లో బుధవారం మండస్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన చెస్ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభరాణి, నర్సింహ, సిల్వేరు మహేష్, సీనయ్య, రవి బాబు, కేదర్ నాథ్, అనిల్ కుమార్, జగదీష్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలివెళ్లనున్న కాంగ్రెస్ శ్రేణులు

భువనగిరిటౌన్ : సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో గురువారం జిల్లా నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లేందుకు ఏర్పాట్లు చేసున్నారు. ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడంతో ఆ పార్టీ నాయకులు ఉత్సాహంతో ఉన్నారు. కాగా ప్రమాణ స్వీకారోత్సవానికి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీతో పాటు ఇతర రాష్ట్ర సీఎంలు వస్తున్నందున్న జిల్లా నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లనున్నట్లు సమాచారం.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలి రావాలి

రామన్నపేట : హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో గురువారం జరగనున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని మాజీ జెడ్పీటీసీ జినుకల వసంతప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వేముల వీరేశం గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

రాజాపేట : ఆలేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బొంత సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని చల్లూరు గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు శార నవీన్, బొడ్డు సురేష్, బొంత రాజు, గుజ్జుక ఉపేందర్, సట్ట శ్రీకాంత్, పల్లెపాటి స్వామి, ఓబీసీ శాఖ అధ్యక్షుడు నంగునూరు సరేష్, బీర్ల యువసేన అధ్యక్షుడు చాడ బంగారు, బడె రేవంత్, వర్కాల కార్తీక్, బడె అఖిల్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచిన బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని గొల్లకురుమ సంఘం నాయకులు పూలపల్లి వెంకటేశం, పసుల సత్యనారాయణ, ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పనగట్ల సుదర్శన్, ఆంజనేయులు, క్రిష్ణ, సోమోల్ల వెంకటేష్, మహేశ్ పాల్గొన్నారు.

మోటకొండూర్: ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు భూమండ్ల అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు ముత్తిరెడ్డిగూడెంలో కాంగ్రెస్ నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇ ప్రభాకర్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, కాంబోజు నాగరాజు, పంతంగి ఉదయ్‌కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బొంత సుధాకర్

అన్నివర్గాల ప్రజలకు న్యాయం

ఆలేరురూరల్ : ఆరు గ్యారంటీలు ఆదరించి ప్రజలు బీర్ల అయిలయ్యను గెలిపించారని.. ఆయన గెలుపుతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పేరపు సిద్ధులు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పేరపు స్వామి, కొరుటూరి సతీష్, చందు, వెంకటేష్, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.